166) రామక్రియ

ప॥ శ్రీపతి నీయాజ్ఞ నేసెద మిదివో। పూపలమాయల బొరలగనేలా॥

చ॥ కాయము సుఖదుఃఖములకు మూలము। పాయము యింద్రియపరవశము।
ఆయము రెంటికి నన్నపానములు। మోయనిమోపిది మొలుగగనేలా॥

చ॥ తలపు పుణ్యపాతకములమూలము। కలిగినపుట్టువు కర్మగతి।
ఫలమిది రెంటికి బలుసంసరము। కలిగిన వెట్టికి కాదన నేలా॥

***************************************************************************************************



***************************************************************************************************

చ॥ జీవు డింతటా సృష్టికి మూలము। భావము బ్రకృతికి బ్రపంచము।
చేవగ రెంటికి శ్రీవేంకటేశ్వర। నీ వంతరాత్మవు నెమకగ నేలా॥